# ఇలాగ ఎందరో

ఆ రాత్రంతా అశాంతిగా నులకమంచం మీద కంటికి కునుకు లేకుండా దొర్లుతున్నవాడు దొర్లుతున్నట్టే ఉన్నాడు మునలయ్య. మనసంతా అల్లకల్లోలంగా ఉంది. అతడి కొడుకు వెంకట్రావు వారం క్రితమే పట్నం నుండి ఉత్తరం వ్రాశాడు. అదే అతడి మనస్తాపానికి కారణం.

వెంకట్రావు బి.ఏ., ఆఖరి సంవత్సరంలోకి వచ్చాడు. ఆ నెలలోనే పరీక్ష ఫీజు కట్టాలి. గడువు పదిహేను రోజులే ఉందని వ్రాశాడు కొడుకు. ఆ గడువు కూడా అపరాధ రుసుముతో చెల్లించడానికి!

ఉత్తరం అంది వారం గడిచింది. అడగదగ్గ వాళ్ళనందరినీ అడిగాడు మునలయ్య. అడిగిన ప్రతీ చోటా మొక్కుబడే అయ్యింది.

మునలయ్యకు ఏం చేయడానికీ పాలుపోవడం లేదు. తరతరాలుగా వాళ్ళ ఇంట అక్షరం ముక్క నేర్చిన వారు లేరు. అందరూ నేలతల్లిని నమ్ముకుని బతికిన వాళ్ళే! కాని మునలయ్య తరం నాటికి మార్పు వచ్చింది.

ఈ దేశంలో కులాల వారీగా రిజర్వేషన్లు ఉన్నాయి: ఆ తరగతి కిందకు వచ్చే వ్యక్తి సంపన్నుడే అయినా వారి పిల్లల చదువు సంధ్యల బాధ్యత ప్రభుత్వమే తీసుకుంటుంది. కాని మునలయ్య కులం ఆ తరగతిది కాదు. అంచేత అతడు కొడుకును చదివించుకోవాలంటే అన్నిరకాల ఫీజులూ కట్టి తీరవలసిందే!

మునలయ్య తరం నాటికి అతడికి మిగిలినది కేవలం రెండెకరాల మాగాణీ మాత్రమే! దానితో వ్యవసాయం వల్ల బాగుపడగలిగేదేమీ లేదనే నిర్ధారణకు వచ్చిన మునలయ్య కొడుకును పాలేరుగా వేయడం ఇష్టం లేక చదువులో పెట్టాడు.

దానివల్ల తమ కుటుంబంలోని భవిష్యత్తరాల వాళ్ళయినా సుఖపడతారని ఆలోచించాడు మునలయ్య. కాని, నేడు ఆ చదువుకే విఘాతం కలిగే పరిస్థితులు ఎదురయ్యాయి. ఆ చివరి సంవత్సరం ఏదో విధంగా నెట్టుకొస్తే పెద్ద కొడుకు చేతికి అందివస్తాడు. తనకు బరువు తగ్గుతుంది. మిగిలిన ఇద్దరి కొడుకుల చదువూ ఆఖరి కూతురి పెళ్ళి బరువూ కొడుకే వహిస్తాడని కొండంత ఆశతో ఉన్న మునలయ్యకు అప్పటికి అవసరమైన రెండు వందల యాభై రూపాయలూ ఎక్కడా దొరక లేదు.

"కొక్కొరొక్కో!' అని కూత పెట్టింది బుట్ట క్రింద మూత పెట్టి ఉంచిన కోడి పుంజు ఆ తెల్లవారు ఝామున. అలవాటు ప్రకారం చటుక్కున లేచి కూచున్నాడు మునలయ్య.

మామూలుగా అయితే ప్రతీరోజూ ఆ సమయానికి ఊరి చివర ఉన్న చెరువుకు పోయి కాలకృత్యాలు తీర్చుకుంటాడు. అదే చెరువులో ఓ మునక వేస్తాడు. చెరువు గట్టు మీద ఉన్న నిద్రగన్నేరు చెట్టు నుండి పువ్వులు తుంచి అదే గట్టున రావిచెట్టు కింద ఉన్న వినాయక విగ్రహం ముందు నిలబడి అప్పటికే నిద్రలేచిన పక్షుల కలకూజిత మంగళ ధ్వనుల మధ్య వినాయకుడిని పూజిస్తాడు. కాని ఆ రోజు అతడి ధ్యాస ఆ వైపుగా పోవడం లేదు.

పూర్తిగా తెల్లవారింది. మునలయ్య భార్య నూకాలమ్మ ఇంటి పనులు ముగించుకుని వచ్చింది.

"ఏటి మావా! అలా దిగాలుగా ఉన్నావు?" అని అడిగింది.

"ఎక్కడికి వెళ్ళినా అప్పు పుట్టలేదే! పెద్దోడికి అర్జంటుగా డబ్బు అంపించకపోతే మూడేళ్ళ కష్టం బుగ్గిలో పోసినట్టవుద్దే" నిస్పృహగా అన్నాడు మునలయ్య.

"ఆ బగమంతుడు మన మొకాన ఏం రాశాడో అది తప్పించడానికి మన తరమా? మనసు పాడుచేసుకుని చేయగలిగిందేం ఉంది? లెగు! ముందు గెంజితాగు" మ్లానమైన ముఖంతో అంది నూకాలమ్మ.

ప్రతినిత్యం అమృతంలా తోచే ఆ గంజి ఆనాడు మింగుడు పడలేదు మునలయ్యకు.

బడుగు ప్రజల నెత్తురు పీల్చే బడా భూస్వామిలా ప్రకృతిలోని పచ్చదనాన్నంతా భగభగమండిస్తూ బారెడు పైకెగబాకాడు సూర్యభగవానుడు.

ఒంటిని చెమటలు దిగజారుతున్నాయనే స్పృహయినా లేక అలా శూన్యం వైపే దీనంగా చూస్తూ కూచుని ఉన్నాడు మునలయ్య. వీధిలో మోగిన సైకిలు బెల్లు శబ్దానికి ఈ లోకంలో పడ్డాడు. వాకిలికి తలుపు కూడా లేని గుడిసెలోంచి బయటకు తొంగిచూశాడు.

ఎదురుగా సైకిలుకు స్టాండువేస్తూ భూషణం. పోస్ట్‌మాన్ భూషణం. "పెద్దయ్యా నీకుత్తరం!" అంటూ గుడిసె వైపు వచ్చాడు. కార్డుతీసి మునలయ్యకు అందించాడు

"కార్డు తీసి నా చేతిలో పెడితే నాకేమంటయ్యా బూషనం? నాకు సదువొచ్చటబండలా!" రొంటినున్న పొగాకు కాడ తీస్తూ అన్నాడు మునలయ్య.

"ఎవ్రురాశారు బూషనం? మా పెద్దోడేనా? సదివి ఇనిపించు" మజ్జిగ గ్లాసందిస్తూ అంది నూకాలమ్మ.

"అవును పెద్దమ్మా!" అని మజ్జిగ తాగి ఉత్తరం వినిపించాడు భూషణం.

సొమ్ము తొందరగా పంపించమని వెంకట్రావు వ్రాసిన రెండో ఉత్తరం అది.

ఉత్తరం విన్న మునలయ్య దుఃఖం మరింత మ్లానమైంది. గేదెకు గడ్డి వేయడానికి బయటకు వెళ్ళింది నూకాలమ్మ.

"ఇప్పటికే ఆలస్యం అయిపోయింది. సొమ్ము రెడీ చేసి కబురెట్టు పెద్దయ్యా! పెద్దాడి పేర మణియార్డరు కడతాను" అని మిగిలిన ఉత్తరాలు బట్వాడా చెయ్యడానికి బయలుదేరాడు భూషణం.

"ఏటీ? అలాగే సూత్తూ కూకుండిపోయావ్ లెగు. ఎక్కడో కాడ సూసి ఆడికంపించు. ఈ పరీచ్చలు పూర్తవుతే ఆడు బి.ఏ., అవుతాడు. తరువాత మిగిలినోళ్ళ సంగతి ఆడే సూసుకుంటాడు" అంది గేదెకు గడ్డివేసి తిరిగి వచ్చిన నూకాలమ్మ.

"మొన్న మొన్ననే పిల్లదాని పురుడోసి అంపించామా? ఆ కరుసుతో ఉన్నదంతా ఊడ్చుకుపోయె! ఇక అమ్ముదామంటే గింజకూడా మిగల్లేదు. నీకు తెలుసుకందా? నిలుసున్న పాట్న రెండొందల యాబయి అంటే మాటలా?"

"అలాగని ఇప్పుడాడికి అంపించకపోతే ఎలా?

భమిడిపాటి భాస్కర రామారావు

ఈ నగాసి నక్కలపాలు సేసుకుంటామా? ఏడ నోజికాడ సూడు."

"అడగదగ్గోళ్ళందరినీ అడిగానే. ఎవురికాడా లేదంట."

"ఆదినారాయణం బాబుగారి నడిగావా?"

"లేదు. అయినా ఆరికిప్పటికే మనం శానా బాకీ పడ్డాం. ఇత్తారో ఇవ్వరో!"

"మనం ఏవన్నా ఎగేసుకుపోతామా ఏంటి? ఓ రోజు అటో ఇటో అవుద్ది గాని అరి రుణం తీర్సమా ఏంటి. అసలు నువ్వు లెగిసెల్లి అడగవు. ఇత్తారో ఇవ్వరో అవి ఈడనే ఈ లెక్కలెందుకు?"

ముసలయ్య చుట్ట ముట్టించుకుని ఆదినారాయణ గారింటికి బయలుదేరాడు.

ఆదినారాయణ గారు తరతరాలుగా ఆ ఊళ్ళో పెద్ద భూస్వామి. ఆ ఊరిలోని పొలాలు చాలా భాగం వారివే. కొడుకులంతా పెద్ద పెద్ద చదువులు చదివి పట్టణాల్లో మంచి అధికార హోదాకల ఉద్యోగాల్లో ఉన్నారు. కూతుళ్ళందరికీ వా[illegible] స్థితికి దగ్గట్లుగా జమిందారీ సంబంధాలే చేశారు. కలిగిన చోటుకే లక్ష్మి కదిలి వస్తుందని చెప్పడానికి ఆయన ఇల్లే నిదర్శనం.




ముసలయ్య వచ్చే వేళకు ఆదినారాయణ గారు సేముతో అల్లిన పాతకాలపు పడక కుర్చీలో వేరగిల బడి జానెడు పొడుగు లంకాకు చుట్ట కాలుస్తూ భుక్తాయాసం తీర్చుకుంటున్నారు ఇంటి అరుగు మీద. వారిది భారీ విగ్రహం. నల్లని దేహచ్ఛాయ. ముఖాన తీర్చిదిద్దిన తిరుమణి చూర్ణం. నిమ్మకాయలను కూడా నిలబెట్టగలిగిన గుబురు మీసాలూ ఆయన శరీరానికి వింత సొగసును సమకూరుస్తున్నాయి. ఎదుట నవారీ బల్లల మీద కాస్త మోతు బరులు కూర్చుని ఉన్నారు. వాకిట్లో చలువ పందిరి. దాని నీడలో ఏదో సహాయం కోసమో లేక తగవుల పరిష్కారం నిమిత్తమో వచ్చిన కూలీనాలీ జనం ఆదినారాయణ గారి దృష్టికోసం ఎదురుచూస్తూ నిలబడి ఉన్నారు.

అలా భూలోక దేవేంద్రుడిలా కొలువుతీరి ఉన్న ఆదినారాయణ గారి సన్నిధికి, "దండాలు బాబయ్యా!" అంటూ రెండుచేతులూ జోడించి వచ్చాడు ముసలయ్య.

వచ్చిన ముసలయ్యను క్రీగంట చూశారు ఆదినారాయణ గారు. అయినా వాడి ఉనికినే గమనించని వాడిలా ఎదుట ఉన్న మోతుబరులతో మాట్లాడుతూ మధ్య మధ్య పందిట్లో తన దయనర్థిస్తూ నిలబడ్డ వాళ్ళ వ్యవహారాలు చక్కబెడుతూ ఉండిపోయారు.

గంట గడిచింది!

రెండు గంటలు గడిచాయి!

కనీసం ఒక్కసారైనా పలకరించడం మాట దేవుడెరుగు. ముసలయ్య వైపు కన్నెత్తయినా చూడ లేదు ఆదినారాయణగారు.

ప్రొద్దుట గంజి సహించలేదు. పందిరి గుంజకు ఆనుకుని నిలబడి ఉన్నాడు ముసలయ్య. నీరసం ముంచుకొస్తోంది. కాళ్ళు పట్టుతప్పుతున్నాయి. మైకం కమ్ముతోంది ముసలయ్యకు. క్రిందికి చతికిల బడదామనిపిస్తోంది.

'అమ్మో! పెద్దల ఎదుట సాహసించి కూచోడమే!' మనసు హెచ్చరిస్తోంది.

"ఏరా ముసలయ్యా! అలా పుంతలో పోతురాజులా బిగుసుకుపోయి ఉండకపోతే వచ్చిన పనేమి

టో ఏడవరాదూ?'' పిడుగులాంటి ఆదినారాయణం గారి కంఠధ్వనికి ఈ లోకంలో పడ్డాడు.

నలుమూలలా చూసాడు. అరుగుమీద ఆదినారాయణం గారు తప్ప మరెవ్వరూ లేరు. సందిట్లో తనుమాత్రమే ఉన్నాడు.

నాలుకతో పెదాలు తడుపుకున్నాడు. పిడచకట్టుకుపోతున్న గొంతు సవరించుకున్నాడు. తను వచ్చిన పని విన్నవించుకున్నాడు ముసలయ్య.

ఆదినారాయణం గారు ముసలయ్య గోడంతా సావధానంగా విన్నారు. విని, ''బాగానే ఉందిరా ముసలయ్యా! నీ కొడుకు బి.ఏ., పాసై పైకివస్తాడంటే నాకూ సంతోషమే! కాని ఎలా చెప్పు? ఇప్పటికే నువ్వు తీర్చవలసిన బాకీ పదివేల పై చిలుకు ఉంది. దానిమీద వడ్డీ చేరిస్తే పదిహేను వేలదాకా దేకుతుంది. ఏ ఏటికాఏడు వడ్డీ డబ్బులయినా కడతావేమోనని చూస్తున్నాను. ఎప్పటికప్పుడే ఏవో సాకులు చెబుతున్నావే తప్ప ఏగానీ కూడా రాల్చడం లేదు. ఎలా చెప్పు? నాకు నీ అవసరాలు తెలియనివి కావు. అయినా ఏం చెయ్యగలను? నా కొడుకులూ పెద్దవాళ్ళయ్యారు. వాళ్ళు సుతరామూ ఒప్పుకోవడం లేదురా ముసలయ్యా!'' అన్నారు ఆదినారాయణం గారు.

కొడుకును కాలేజీలో చేర్చినది లగాయతూ ముసలయ్య పడని పాట్లు లేవు. పైసా చేతిలో మిగలడం గగనమైపోతోంది. అక్కడికీ తనూ తన భార్య నూకాలమ్మా కూడా పైపనులకు పోతూనే వున్నారు. మూడేళ్ళ క్రితం చేసిన రెండో కూతురు పెళ్ళితో పరిస్థితి మరీ ఇరకాటం అయిపోయింది. అది లగాయతూ సంవత్సరానికి ఓ సారి పల్లిపురిటి ఖర్చులు. మధ్య మధ్య భార్యకో పిల్లలకో రోగాలు. నేటి మందుల ధరవల్లో పావలాతో పోయేదానికి పదిరూపాయల ఖర్చు.

ఇంట్లో తిండికి గింజలయితే ఉంటాయి. కాని వెచ్చాలో? ప్రభుత్వం వారి చవకధరల దుకాణాలు పేరుకే! చేతిలో డబ్బులున్నప్పుడు అక్కడ సరుకు ఉండదు. అక్కడ సరుకున్నప్పుడు కొనడానికి డబ్బుండదు. ఇటువంటి ఈతిబాధలతో మధ్యతరగతిలో దిగువ తరగతికి చెందిన ముసలయ్య చేసిన బాకీ తీర్చలేకపోయాడు. అదంతా జ్ఞాపకం వచ్చింది ముసలయ్యకు. ఆదినారాయణం గారి బాధలు ఆదినారాయణం గారికీ ఉంటాయనీ ఎంత చెట్టుకు అంతగాలనీ కూడా అనుకున్నాడు కల్లాకపటం ఎరుగని ముసలయ్య.

అయినా ఆశ చావక, ''ఈ ఒక్కసారికీ ఆదుకుని నన్నీ గండం నుంచి గట్టెక్కించండి బాబయ్యా. పై ఏటికి మా పెద్దాడి చదువు కరుసుండదు. దేవుడు మేలుచేసి ఆడికో ఉద్యోగం దొరికితే మీ బాకీ యావత్తూ సుస్తాగా తీరుమానం చేస్తాను బాబయ్యా!'' అన్నాడు ముసలయ్య.

''చూడు ముసలయ్యా! చదువు పూర్తవగానే మీ వాడికి ఉద్యోగం వస్తుందే అనుకో. వాడికొచ్చేది వాడికే చాలదు. ఇకవాడు నిన్నేం ఆదుకోగలడు చెప్పు? నీకు ఇప్పటికే చాలా ఇచ్చాను. ఇక నావల్ల కాదు. అంతగా కాదంటావా ఏదో రేటు కట్టి నీ భూమి నాకమ్మెయ్. నీకూ బాధుండదు. నాకూ బెంగుండదు. ఇదే విషయం ఇంతకు ముందు కూడా నీకు చాలాసార్లు చెప్పాను'' అని ముసలయ్య



## జాకీ ష్రాఫ్ మళ్ళీ తండ్రి అయ్యాడు

జనవరి 27, 1993న జాకీ ష్రాఫ్ భార్య అయేష ష్రాఫ్ బొంబాయి లోని బ్రీచ్‌కాండీ ఆస్పత్రిలో ఒక పాపకి జన్మనిచ్చింది. తల్లి పిల్ల క్షేమంగానే వున్నారు. జాకీ మొదటి కొడుకు పేరు జయహేమంత్ వుర్ఫ్ టైగర్. ఇపుడు పుట్టిన పాపకి ఏ పేరు(టైగర్ లాంటిదే) పెడతారో?

కు మరోమాటకు తావివ్వకుండా లోపలకు వెళ్ళిపోయారు ఆదినారాయణం గారు.

హతాశుడైన ముసలయ్య చేసేదిలేక కాళ్ళీడ్చుకుంటూ నీరసంగా ఇంటిదారి పట్టాడు.

ఆదినారాయణం గారికి ఇంటి హాల్లోనే ఎదురుపడింది ఆయన భార్య సౌభాగ్యమ్మ. భర్తకు వెండిచెంబుతో మంచినీళ్ళందిస్తూ, ''ఉన్న భూమినే ప్రభుత్వం హస్తగతం చేసుకోకుండా వాళ్ళ పేర వీళ్ళ పేర పెట్టి నాటకం ఆడుకుంటూ వస్తున్న మనకు ఇంకా వాడి రెండెకరాలూ కూడా కావలసివచ్చాయా?'' ఎద్దేవగా అంది సౌభాగ్యమ్మ.

ఆమె మాటకు ఆదినారాయణం గారికి కోపం వచ్చింది. ''అందుకేనే మిమ్మల్ని ఆడ పీనుగులని అన్నదీ'' అని ఖస్సుమన్నారు. తరువాత తమాయించుకుని, ''చూడు! వాడి రెండెకరాలూ చక్కగా కాలువ వార భూమి. మనని చాలా వెనకగా ఉన్నాయి. నీటి ఎద్దడి రోజుల్లో నారుపోసుకుందుకు మనం ఎంత అవస్థ పడాల్సి వస్తోందో నీకేం తెలుసు? రెండు మూడు పర్యాయాలు నారు వాడిదగ్గరే కొనాల్సి వచ్చింది.''

''మీకు కావాలని అడిగేసరికి అగ్గగ్గలాడుతూ చాలా తక్కువ ధరకే ఇచ్చాడుకదండీ పాపం!''

''ఆ! ఎవడికోసమని ఇస్తాడే! మనం వాడికి చేసే ఉపకారాల ముందు అవెంత?'' విరసంగా అన్నాడు ఆదినారాయణం గారు.

''అవునవును. కొంపలు గుండాలయ్యేంత వడ్డీలతోటి'' కించిత్తు హేళన ధ్వనింపచేస్తూ అందావిడ.

''ఊరికే ధారపోస్తారే!''

''ఊరికే ఎలాగూ ధారపొయ్యడం లేదు కదా! వడ్డీ ఎలాగూ వసూలు చేస్తున్నాం కదా! అవసరం కాబట్టి అడిగాడు. ఇస్తేయేం? మనకేం లేదా పోదా?''

''తాహతులేని వెధవకు అంత పొగరేం? నా అంతటి వాణ్ణి నోరు విడిచి అడిగాను కదా? అలాగే బాబూ! అంటే ఏం?''

''ఏమండోయ్! ఎవళ్ళ నమ్మకాలు వాళ్ళవి. అది వాడికి తాతాల నాటి నుండీ వస్తున్న భూమి. తన చేతికి వచ్చిన ఆ కాస్త భూమిని పెంచలేకపోయినా ఉన్నది ఉన్నట్టు కొడుకులకివ్వాలని ఉంటుంది. అందులో తప్పేమిలేదే!''

''అబ్బే! తప్పని నేను మాత్రం ఎలా అంటానే? అయినా ఆ భూమిని వాడు నాకు అమ్మకుండా ఎలా ఉండగలడో నేనూ చూస్తాను.''

''వాడి చేత బలవంతంగా అమ్మించగలరా?''

''ఇన్నాళ్ళు కాపురం చేసినా ఈ ఆదినారాయణం సంగతి నీకు తెలిసినట్లు లేదు. ఏం చేస్తానో చూద్దువుగాని!'' మీసం మెలివేస్తూ అని చొక్కా కండువా వేసుకుని మూలనున్న పొన్నుకర్ర పట్టుకుని బయటకు నడిచాడు ఆదినారాయణం గారు.

★ ★ ★

కనీసం ఆ రోజునైనా సొమ్ము పంపించకపోతే కొడుకు మూడేళ్ళ కష్టమూ బూడిదలో పోసిన పన్నీరవుతుంది. అప్పు ఎలాగూ పుట్టలేదు. కనీసం గేదెను అమ్ముదామని ప్రయత్నించినా కొనడా

నికి ఎవరూ ముందుకు రాలేదు. ఏ దారీ కనిపించ డం లేదు ముసలయ్యకు. కుక్కి మంచం మీద ముదుమకు పడుకుని ముసుగుతన్నాడు.

"పెద్దయ్యా! నన్ను గుర్తు పట్టలా?" పళ్ళి కిలించి అన్నాడు.

ముసలయ్యకు అతడెవరో తెలియలేదు.

తిరిగి అపరిచత వ్యక్తి, "రామాపురం రాఘవ య్య మా వేలు విడిచిన మేనమామ. ఈ పెట్టె వాళ్ళింటో ఇద్దామని పట్నం నుంచి వచ్చాను. కాని వాళ్ళు ఊళ్ళో లేదని ఇక్కడే తెలిసింది. ఈ పెట్టె చాలా బరువు. మళ్ళీ పట్నం దాకా మోసుకుపోలే ను. రెండు రోజుల్లో వచ్చి తీసుకుంటాను. కాస్త మీ ఇంట్లో పెట్టుకోనియ్యి పెద్దయ్యా!" అని అడిగాడు.

ముసలయ్య సరే నన్నాడు. వచ్చినతను పెట్టె ను తనే స్వయంగా ఇంట్లో పెట్టి తనదారిన తను వెళ్ళాడు.

మరొక గంటలో పోలీసు జీపు ఒకటి వచ్చి ముసలయ్య ఇంటి ముందు ఆగింది. ఒక యస్.ఐ. నలుగురు కానిస్టేబుల్స్ బిలబిలమంటూ ఇంట్లో దూరారు. చేతిలోని లాఠీలతో కుండా ముంతా విన్నాభిన్నం చేశారు. ఇల్లంతా గాలించి ఒక మూల గా ఉన్న చిట్టుతవుడుమూట వెనుకగా ఉన్న పెట్టె ను బయటకు లాగి, "ఇదే!"దే!" అని అరిచారు.

ముసలయ్య అయోమయంగా చూస్తూ నిలబ డ్డాడు.

యస్.ఐ. ముసలయ్య వైపు తిరిగి, "ఏరా! దొంగలం.... కా" అని తిట్టి "దొంగతనాలెప్పటి నుండి మొదలెట్టావురా?" అన్నాడు.

ఆ అభియోగంతో కొయ్యబారిపోయాడు ముసలయ్య.

"జవాబు చెప్పకుండా అలా ముంగిలా నిలబడ తావేమిరా గాడిద కొడకా?" గద్దించాడు యస్.ఐ.

"సార్! నాలుగు తగలనిస్తే వాడే పలుకుతాడు సార్!" కూడా ఉన్న హెడ్డు అన్నాడు.

ముసలయ్య లబోదిబోమన్నాడు. అతడి భా ర్యాపిల్లలూ విలవిలలాడారు. ప్రత్యక్షంగా దొంగసొ త్తుతో దొరికాడు ముసలయ్య. పోలీసులు చేసిన హడావిడికి అక్కడ మూగిన ఇరుగుపొరుగు అవా క్కయ్యారు.

ముసలయ్యను పోలీసులు వెంటపెట్టుకు పోయారు.

రామాపురంలో నివసిస్తున్న ఆదినారాయణం గారి బావమరిది ఇంట్లో దొంగలు పడి వెండిసా మాను ఉన్న ట్రంకుపెట్టెను ఎత్తుకుపోయారని తన యింట్లోదొరికిన పెట్టే అదేనని పోలీసులు కోర్టులో కేసునమోదు చేసేవరకు తెలియలేదు ముసలయ్యకు. దొంగతనం జరిగినరాత్రి అతడు ఇల్లువదలి ఎక్కడికి వెళ్ళలేదని చెప్పడానికి ఉన్న సాక్షి అల్లా ఒక్క మాకాలమ్మ. మాకాలమ్మ ముసల య్య భార్య. అందుచేత ఆమెసాక్ష్యం చెల్లదన్నారు పోలీసులు.

ఎవడో తెలియని ఒకవ్యక్తి ఆ పెట్టెను తెచ్చి తన ఇంట్లో పెట్టాడని చెప్పే ముసలయ్య మాటల ను కట్టుకథలని కొట్టి పారేశారు పోలీసులు

పైగా ఆ రాత్రి ముసలయ్య అలాటి పెట్టెను మోసుకుంటూ వెళ్ళడం తాముకళ్ళారా చూశా మని చెప్పే ఇద్దరు కూట సాక్షులు కూడా తారస పడ్డారు.

ముసలయ్య మొర అరణ్యరోదనమైంది.

పోస్టుమన్ భూషణం చేసిన కబురందుకుని ఉన్న పాటున వచ్చి వాలాడుముసలయ్య కొడుకు వెంకట్రావు. నలుగురూ చేరి ముసలయ్య తరపున వాదించడానికి ప్లీడర్లు పెట్టమన్నారు. చేతిలో చిల్లి గవ్వలేదు. ప్లీడరెలా వస్తాడు? వెంకట్రావుకేం చె య్యడానికి తోచలేదు. ఎవరూ అతడికి సహాయం చెయ్యగలవారు లేకపోయారు. చెయ్యగల స్తోమత కలిగినవారు ఉదాసీనభావం వహించారు. చివరకు ఆదినారాయణంగారి సన్నిధినే నిలబడవలసి వచ్చింది వెంకట్రావుకు.



## ప్రతిభ-నదీమ్‌ల పెళ్ళి కాలేదట

ప్రేమించే వాళ్ళు దేనికీ భయపడరు అని అంటారు. కాని ప్రతిభసిన్హా మాత్రం భయపడి పోయింది. ఇటీవల ప్రెస్‌కి తన గురించి చెపుతూ నదీమ్‌కి తనకి ఇంకా పెళ్ళి కాలేదు. ఇదంతా నన్ను మా మమ్మీని కించబరచడానికే ఇలా పుకార్లు చేస్తున్నారు అని అంటోంది.

"బాబూ! ఈ ఆపదలో మీరే ఆదుకోవాలి" అర్థించాడు వెంకట్రావు.

వెంకట్రావు రెండు క్షణాలపాటుఏమీ మా ట్లాడలేదు. చివరకు తెగించాడు. "బాబూ! తమ రు ఊరికే సాయం చెయ్యవద్దు. మాకున్న ఆ రెండెకరాలు కొండ్రా రాయించుకుని అయినాఉప కారం చేయండి" అన్నాడు.

తరతరాలుగా తమకుటుంబం కూటికి మా త్రమే పేదలుకాని గుణానికి పేదలుకాదన్న సంగతి వెంకట్రావుకూ తెలుసు. అలాటిది ఇప్పుడు తన తండ్రిమీద మోపబడ్డది దొంగతనం నేరం. ద నుండి బయటపడకపోతే భవిష్యత్తరాల వారం కీ దరిద్రంతోబాటు దొంగలనే ముద్రపడే ప్రమ దం వచ్చిపడుతుంది.

"ఒరేయ్ వెంకట్రావ్! తన ప్రాణమేనా వ లుకుందుకు సిద్ధపడతాడు కాని మీనాన్న ఆ కొ ద్దను వదులుకోలేదురా. అందుకు మతరామ అంగీకరించడు. నీవా ఇంకా రెక్కలురాని కు కుంకవి! నిన్ను చూస్తే నాకడుపు తరుక్కుపోత ది. కాని నేనే మీ చెయ్యలేని స్థితిలో ఉన్నానురా! అన్నాడు ఆదినారాయణంగారు.

వెంకట్రావు ఇంటికి తిరిగివచ్చాడు. ఆత్రంగా ఎదురుచూస్తోంది.

"అదెమ్మేత్తే రేపేటిసేత్తంరా? అదీగాక మాటంటేనే మీ అయ్యపానాలొగ్గేత్తాదురా కొ కా!"అని, "అదీగాక అది మీతాత ముత్తా కాణ్ణించి వత్తన్న మాలచ్చిమిరా."

ఒక నిశ్చయానికి వచ్చాడు. కాస్త ఎంగిలిప వెళ్ళమంటున్న తల్లిమాట కూడా వినిపించు కుండా పట్నం బయలుదేరాడు. జయిల్లో తండ్రి కలుసుకున్నాడు. భూమిని ఆదినారాయణంగా కే అమ్మాడు. అప్పటికే తీర్చవలసిన అప్పుకు దానిమీద చక్రవడ్డీపోను ఆరెండకరాలకు ఒక ఎ మిది వేలు మాత్రమే దక్కింది.

ఆదినారాయణంగారు తనను ముంచుతున్నా రని తెలిసినా అవసరం తనది కనుక వెంకట్రావు కిమ్మనలేదు. అన్నిటికి మూలం అయిన డబ్బు సమకూడింది. వ్యవహారం చకచకా నడిచింది ముసలయ్య నిర్దోషిగా విడుదలయ్యాడు. అప్ప అయేసరికి వెంకట్రావుకు మిగిలింది హళ్ళి హళ్ళి సున్నకుసున్న. పరీక్షక వెళ్ళలేకపోయాడు.

ఆదినారాయణంగారి కోరికే నెరవేరింది. ము సలయ్య భూమిని వేజిక్కించుకుందుకు ఆయన వే వ ఎత్తు ఆయన భార్యకే తెలియలేదు. ఇక ముస యాకు ఏం తెలుస్తుంది? ●